# అభివృద్ధిలో అగ్రగామిగా మెదక్ నియోజకవర్గం


**- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం.. - మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**





**మెదక్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** మెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామియా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. గురువారం మెదక్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించారు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన అంబులెన్స్ లను శాసనసభ్యులు ప్రారంభించారు. మెదక్ పట్టణంలోని అవుసులపల్లి లోని జిల్లా అటవీ శాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాటాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవల అందాలన్నారు. చిన్న శంకరంపేటలో అంబులెన్స్ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని అన్నారు.మెదక్ అవుసులపల్లి 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అటవీశాఖ వన సంరక్షణ నివాసగృహం శాసనసభ్యులు ప్రారంభించారు. అటవీ శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం జోజి డీఎఫ్ఓ, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



**ధర్పల్లి, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్పల్లి లో ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ టి. శ్రీనాథ్ గారు తల్లిదండ్రులకు కళాశాల నిర్వహిస్తున్న వివిధ పరీక్షలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వివరాలను హాజరు శాతం వివరాలను అదేవిధంగా రాబోయే పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా తయారు చేసినటువంటి 90 రోజుల ప్రణాళికను గురించి వివరించడం జరిగింది. క్రమం తప్పకుండా విద్యార్థులు హాజరు అయ్యే విధంగా చూడాలని ప్రిన్సిపల్ తల్లిదండ్రులతో చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి శ్రీనాథ్ గారు సీనియర్ లెక్చరర్ సురేష్ బాబు సార్ గారు స్టూడెంట్ కౌన్సిలర్స్ హరిత మేడం మరియు లాబిశెట్టి మహేష్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేత

**భీమ్‌గల్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** భీమ్‌గల్ మండలం ఎంజి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని కూన్య తండాలో భూక్యా మోతిలాల్ నివాస గృహము బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. అందులో ఉన్న బియ్యము, పప్పులు, బాసాన్లు, బట్టలు అన్ని పూర్తిగా కాలిపోయినాయి. దీనికి వెంటనే దిగ్భ్రాంతి చెంది మానవతా దృక్పథంతో స్పందించిన బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వారి కుటుంబానికి తన వ్యక్తిగతంగా తక్షణసాయంగా బియ్యము, పప్పులు,ఉప్పులు,చక్కెర,నూనె మరియు 5000/- వేల రూపాయల ఆర్థిక సాయం గురువారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోతిలాల్ కుటుంబాన్ని సహాయం అందజేయడం జరిగిందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొనకాంటి నర్సయ్య, మాజీ జెడ్పి కో ఆప్షన్ నెంబర్ మొయిజ్, నాయకులు శర్మ నాయక్, మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ తుకాజి నాయక్, గణేష్ మల్లెల శ్రీకాంత్, రాగుల అశోక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.





## కబ్జాకు గురవుతున్న పేదల భూములు

**- పేద రైతులకు న్యాయం చేయండి**

**- తహసీల్దార్‌కు వినతి**



**సిరికొండ, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** సిరికొండ మండల కేంద్రంలోనీ గడ్కోలు గ్రామంలో గత 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా సాగు భూమిలో కొందరు కబ్జాదారులు భూములను కబ్జా చేస్తూ నిరుపేదలను బెదిరింపులకు గురి చేస్తున్నారని పోలీసు స్టేషన్ లో గురువారం పిర్యాదు చేశారు.అనంతరం సిరికొండ మండల ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేశారు. గడ్కోలు గ్రామంలో 102 సర్వే నెంబర్ గల భూమిలో ఒంటిప్ప తండా కు చెందిన కొంతమంది కబ్జాదారులు భూములను కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తులు చేశారు.తక్షణమే న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలి

**- సిరికొండ పోలీస్ స్టేషన్‌లో వినతి**



**సిరికొండ, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్టులపై జరిపిన దాడిపై గురువారం టి యు డబ్ల్యు జే-ఐ జేయు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ఆదేశాలతో జిల్లా కమిటీ ఈసీ మెంబర్ మిట్టపల్లి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో సిరికొండ పోలీస్ స్టేషన్ లో సిరికొండ ప్రెస్ క్లబ్ తరపున వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. జర్నలిస్టుల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభం

**భీమ్‌గల్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** భీమ్‌గల్ మండలం దేవక్కపేట్ గ్రామం హరిసింగ్ తండాలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల సొంత నిధులతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మించి తండావాసులకు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి హాజరై స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. సొంత నిధులతో వాటర్ ట్యాంకు నిర్మించినందుకు తండావాసులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు కోరాడి రాజు, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరికెల సాయిలు,యువజన మండల అధ్యక్షులు బద్దం అవినాష్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య తిరుపతి, ఉపాధ్యక్షుడు గుంట నాగరాజ్, మండల్ జనరల్ సెక్రెటరీలు రవి, శ్రావణ్, నర్సయ్య, యువజన నాయకులు మలవత్ అజయ్, మోహన్, మహిళా అధ్యక్షురాలు రాజవ్వ, లక్ష్మణ్ సురేష్, ప్రభాకర్, గోవర్ధన్, గణేష్, సతీష్, ప్రవీణ్, కిసాన్, రాజేశ్వర్, మల్లేష్, దేవక్కపేట గ్రామ మహిళలు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో కమిషనర్ తనిఖీ



**ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** ఆర్మూర్ పట్టణంలోని గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎస్టీ బాయ్స్ హాస్టల్ ని అలాగే సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలని సందర్శించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పిల్లలకు రుచికరమైన భోజనం పెట్టాలని సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పిల్లలతో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సానిటైజర్ గజనంద్ పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ క్రీడలు




**ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** ఆర్మూర్ పట్టణంలోని పిప్రి సాంఘిక సంక్షేమ పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు గురువారం ముగిశాయి. ముగింపు వేడుకలకు మున్సిపల్ కమిషనర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజగంగారాం, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలి



**కోరుట్ల, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** న్యూస్ కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని జర్నలిస్ట్ సంఘాలు,అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేసారు. గురువారం కోరుట్ల పట్టణ కేంద్రంలో ప్రెస్ క్లబ్,జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ లోని మోహన్ బాబు ఇంటి వద్ద న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టుపై ఆయన దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో భాగంగా కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల పట్ల అమానుషంగా ప్రవర్తించి,దాడి చేయడం హేయమైన చర్యగా వారు భావించారు. జరిగిన ఘటనపై వెంటనే సినీ నటుడు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,ప్రెస్ క్లబ్ సభ్యులు,అఖిలపక్ష సంఘాల నేతలు,పలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



**జుక్కల్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఈ నెల 16 న బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్ప ఫంక్షన్ హాల్ లో జుక్కల్ నియోజకవర్గ మున్నూరు కాపు మహాసభ పోస్టర్లను మద్నూర్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో గురువారం మద్నూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మున్నూరు కాపు నియోజకవర్గము స్థాయి మహాసభ విజయవంతనికి మద్నూర్ మండలం నుండి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలోమద్నూర్ మండల మున్నూరు కాపు సంఘం నాయకులు డాక్టర్ బండి వార్ విజయ్. పాకల్ వార్ విజయ్ కర్ల సాయిలు సందువార్ హనుమాన్లు రాములు అంజయ్య బిచ్కుంద మండల మున్నూరు కాపు నాయకులు నల్చర్ రాజు. శోపన్ రావు నల్చర్ శ్రీనివాస్ జుక్కల్ మండల పెద్ద ఎడిగి అశ్వత్ వార్ వినోద్. అశోక్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలో మెరిసిన మెండోరా విద్యార్థులు



**భీమ్‌గల్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):**
భీమ్‌గల్ మండలం మెండోరా జిల్లా పరిషత్ మెండోరా పాఠశాలలో చదువుతున్న 9వ విద్యార్థి ఏ. ఆర్తి స్టేట్ లెవెల్ లో ప్రతిభ చూపింది. ప్రజాపాలన ఉత్సవాల్లో విద్యాశాఖ జరిపిన వ్యాసరచన పోటీలలో పాల్గొని జిల్లా లెవల్ లో ఫస్ట్ స్థానం పొంది, రాష్ట్ర స్థాయిలో వ్యాసరచనపోలో పాల్గొని ప్రతిభ కనబరిచింది. స్టేట్ లెవెల్ లో ప్రతిభ చూపిన స్టూడెంట్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈఓ ప్రశంసలు అందజేశారు. మెండోరా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం లో వీడీసీ చైర్మన్ గంగారెడ్డి, బి.విజమ్ రెడ్డి, క్యాషియర్ ఆర్తి ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు బృందం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్స్



**ఆర్మూర్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):**
నిజామాబాద్ జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్స్ సెలక్షన్స్ ని జెడ్పిహెచ్ఎస్ కల్లడి, స్కూల్ నందు ఈ నెల14 న నిర్వహించడం జరుగుతుందని జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ లు తెలియజేశారు. ఈ ప్రక్రియలో ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జనవరి 2025 హైదరాబాదులో నిర్వహించబోయే 2వ ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు తేది 01-01-2010 పైబడి జన్మించిన వారై ఉండాలి. తమ యొక్క జనన ధ్రువీకరణ పత్రంతో ఈనెల 14వ తేదీ శనివారం ఉదయము 10 గంటలకు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కల్లడి, నందు జిల్లా హ్యాండ్బల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్,కు రిపోర్ట్ చేయవలసిందిగా కోరారు. సంప్రదించవలసిన నంబర్లు: 9642535535, 9440441757.

## చైన్ స్నాచింగ్

**ఆర్మూర్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):**
జాతీయ రహదారి 44, ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి నిస్సి చర్చ్, సమీపంలో గురువారం రోజు స్కూటీపై వెళ్తుండగా మహిళ మెడలో నుంచి దుండగుడు చైన్ ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తిరుమల కాలనీకి చెందిన చెందిన సింగారం లలిత, కొడుకుతో కలిసి అర్గుల్ లో ఫంక్షన్‌కు వెళ్లి సాయంత్రం స్కూటీపై తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. మామిడిపల్లి సమీపంలో వెనుక నుంచి దుండగుడు పల్సర్ బైకుపై వచ్చి ఆమె మెడలో నుంచి గొలుసు అపహరించాడు. నిందితుడు బ్రౌన్ కలర్ జాకెట్ ధరించి ఉన్నట్లు బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**భీమ్‌గల్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):**



భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మరాయి కుంట పొలం వద్ద గుర్తుతెలియని మృతి దేహం లభ్యమైందని ఎస్సై జి. మహేష్ తెలిపారు.ఎస్సైతెలిపిన వివరాల ప్రకారం ధర్మారాయి కుంట పొలంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనది ఇతని వయసు సుమారు 50, నుండి 60 సంవత్సరాలు వరకు వయసు ఉంటుంది.ఎత్తు సుమారు 5.4 మృతుడి ఎడమ చేయికి ఏ రాజయాని పచ్చబొట్టు ఉంది. ఎడమ చేయికి వాచ్,కుడి చేయి ఎరుపు రంగులో దారం ఉంది. ఎవరైనా ఈ ముక్తి దేహాన్ని గుర్తిస్తున్నట్టయితే వెంటనే భీమ్‌గల్ ఎస్సై 8712659866,సీఐ 8712659865 నంబర్ కు సంప్రదించాలని వారు తెలిపారు...

## పెళ్లికి వచ్చి తిరిగిరాని లోకానికి..

**ఆర్మూర్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):**



హైదరాబాదు నుండి భీంగల్ కు పెళ్లికి వచ్చిన ప్రకాష్ 18 సంవత్సరాల వయస్సు, వనపర్తి, నివాసి, పెళ్లికి వచ్చి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. వివరాల్లోకి వెళితే బుధవారం రోజు తన స్నేహితుడు అక్షయ్ కోటార్మోర్, పెర్కిట్, నివాసి మరదలు పెళ్లి భీంగల్ లో ఉండగా హైదరాబాద్ నుండి ఒక వ్యాగన్ఆర్ వెహికల్ నెంబర్ టిఎస్ 07ఎఫ్ 9896 గలది. ఎంగేజ్ మాట్లాడుకుని వచ్చి పెళ్లికి హాజరై తిరిగి కారులో కొటార్మూర్ పేర్కిట్ తన ఫ్రెండ్ ఇంటికి వచ్చిన తర్వాత రాత్రి 01:30 నుండి 2 గంటల ప్రాంతంలో అదే కారులో డ్రైవర్ మద్దెల చందు, తండ్రి పేరు రామస్వామి, వయస్సు 19 సంవత్సరాలు, ఎస్సీ మాల కులానికి చెందిన వ్యక్తి హయత్ నగర్ నివాసి, టీ తాగడానికి కారులో వెళ్తుండగా క్రాంతి స్కూల్ దగ్గర కాలనీ స్పీడ్ బ్రేకర్ వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు గుద్దుకొని కారు పల్టీ కొట్టిందని, ముగ్గురికి చిన్న గాయాలు కాగా ప్రకాష్, కు తలకు గాయమై హాస్పిటల్కు తీసుకుపోగా చనిపోయాడని, శవము ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్





**ఆర్మూర్, డిసెంబర్ 12 (ప్రజా శంఖారావం):**
ఆర్మూర్ పట్టణంలో 20 వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి, పెర్కిట్ లలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు.



ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఈ కార్యకమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నాభాయ్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహశీల్దార్ గజానంద్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

### మంత్రిని సన్మానించిన ఆలయ అర్చకులు





**మంథని, డిసెంబర్ 12**
మంథని పట్టణంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మంత్రిని శాలువాతో సన్మానించారు. శ్రీ దత్త ఉపాసకులైన దివంగత ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దూదిళ్ల శ్రీపాదరావు దత్త భక్తుడు. ఆయన ఎప్పుడూ స్వామివారిని దర్శించుకునేవారు. అదే పరంపరంలో మంత్రి శ్రీధర్ బాబు సైతం మంథనిలో ఉన్నారు అంటే చాలు శ్రీ దత్తాత్రేయ స్వామి ని తప్పనిసరిగా దర్శించుకుంటారు. రాష్ట్ర మంత్రిగా ఎంతో బిజీగా ఉన్న నవరాత్రి ఉత్సవాల్లో భావన గురువారం రోజున స్వామివారిని దర్శించుకోవడానికి ప్రత్యేకంగా విచ్చేశారు. అలాగే వారి స్వగ్రామమైన ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామివారి ఆలయాన్ని కట్టించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ శ్రీ దత్తాత్రేయ స్వామి అవతారం శాశ్వతంగా నిలిచే అవతారమని, ఆ క్రమంలో పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభునిగా, కరంజ లో శ్రీ నరసింహ సరస్వతిగా, షిరిడీలో సాయి నాథునిగా అవతరించి భక్తులకు సుఖసంపదలను ప్రసాదిస్తున్నారన్నారు. దూర్వాస మహా రుషి అంబరీశుషు కి ఇచ్చిన శాపములను విష్ణుమూర్తి దహించి అనేక అవతారము స్వీకరించారన్నారు. వాటిలో శ్రీ దత్తాత్రేయ అవతారం ఒకటని మంత్రి తెలిపారు. ప్రజలు సులభంగా మోక్షం పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధిపర్చుటకు అవతరించిన అవతారమే శ్రీ దత్తాత్రేయ అవతారమన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలీ ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, టిపిసిసి ఎలక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు, గ్యాస్ ఏజెన్సీ ఎండి పనకంటి శ్రీధర్, పెంటరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్‌లు అందజేత

**కోరుట్ల, డిసెంబర్ 12:**
మండలంలోని అయిలాపూర్ గ్రామంలో అభివృద్ధి పనుల నిమిత్తం ప్రొసీడింగ్ లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను, రైతులను అరిగోస పెడుతుందన్నారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి, ప్రజల అభ్యున్నతికి తొడపాడిందన్నారు. కాగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఆదర్శ యూత్ సంఘంలలో బోర్ బావి ఏర్పాటుకు రాజ్యసభ ఎంపీ నిధులు మేజూరైనట్లు తెలిపారు. ఇట్టి మంజూరి ప్రొసీడింగ్ పత్రాలను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చీటీ వెంకట్రావు, నాయకులు పిడుగు సందయ్య, తుక్కయ్య, ఖయ్యూమ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, యూత్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



